సాక్షి నల్లగొండ

ఆదివారం । 22 । డిసెంబర్ । 2024



ధాన్యం రాకుండా చర్యలు
తెలంగాణలోకి అక్రమంగా ధాన్యం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఐజీ సత్యనారాయణ అన్నారు. - 8లో



బాధ్యతను పెంచేలా ఉండాలి
పరిశోధనలు సామాజిక బాధ్యతను పెంచేలా ఉండాలని ఎంజీయూ వైస్ చాన్స్‌లర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. - 10లో



ప్రింటెడ్ వస్త్రాలను అరికడతాం
ప్రింటెడ్ ఇక్కత్ వస్త్రాలను అరికడతామని కేంద్ర చేనేత అభివృద్ధి జాయింట్ కమిషనర్ నిపున్ పాండే అన్నారు. - 10లో

న్యూస్‌రీల్

30, 31 తేదీల్లో సైన్స్ ఫెయిర్

నల్లగొండ: నల్లగొండ పట్టణ పరిధిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాలలో ఈ నెల 30, 31 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని డీఈఓ బొల్లారం భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, కమ్యూనికేషన్, సహజ వ్యవసాయం, విపత్తు నిర్వహణ, మేథమేటికల్ మోడల్స్, కంప్యూటేషనల్ థింకింగ్ వ్యర్థాల నిర్వహణపై ఉపఅంశాలల ఆధారంగా విద్యార్థులతో ప్రాజెక్టులను తయారు చేయించి ఉపాధ్యాయులు ప్రదర్శించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి తప్పనిసరిగా 2 ప్రాజెక్టులు తీసుకు రావాలని ఆదేశించారు. జిల్లాలో గతంలో ఎంపికైన 113 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించాలని కోరారు.

డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు అధికారి బాధ్యతల స్వీకరణ



వాణి

నల్లగొండ: డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు అధికారిగా నెల్లూరు వాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఉప్పల్ ఆర్‌టీఓగా పనిచేస్తున్న వాణి పదోన్నతిపై నల్లగొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు అధికారిగా బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన ఆమెకు పలువురు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

చిట్యాల: జిల్లాలో అసంపూర్తిగా ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు డీపీఆర్‌ను ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ ప్రాజెక్టు సుందరీకరణ డీపీఆర్‌ను విడుదల చేసిన వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. కేతేపల్లిలోని మూసీ ప్రాజెక్టు, కాల్వలు, ఆసీఫ్‌నహర్ కాల్వల తూములు, షెట్టర్‌లకు మరమ్మతులతోపాటు ఎస్‌ఎల్‌బీసీ కాల్వలకు లైనింగ్ పనులు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలను తెలిపేందుకుగాను ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్మిక సంఘాల నాయకులను అరెస్టులు చేయడం తగదన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, కత్తుల లింగస్వామి, పామనగుళ్ల అచ్చాలు, అర్రూరి శ్రీను, లడే రాములు, దేశబోయిన సరస్వతి, కందగట్ల గణేష్, కల్లూరి కుమారస్వామి, ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, మెట్టు నర్సింహ, ఐతరాజు యాదయ్య, వెంకన్న, నరేష్, రాములు పాల్గొన్నారు.

నృసింహుడికి నిత్యారాధనలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. వేకువజామున ఆలయాన్ని తెరచిన అర్చకులు సుప్రభాత సేవ చేపట్టి.. గర్భాలయంలోని స్వయంభూలను నిజాభిషేకం, తులసీ అర్చనతో కొలిచారు. అనంతరం ఆలయ ప్రథమ ప్రాకార మండపం, ముఖ మండపంలో శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవారి జోడు సేవలను ఆలయ మాడ వీధిలో ఊరేగించారు. రాత్రి స్వామివారికి శయనోత్సవం చేసి ఆలయాన్ని మూసివేశారు.



ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు



హాకీ పోటీలను ప్రారంభిస్తున్న హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్

క్రీడల్లోనూ రాణించాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ అన్నారు. శనివారం నల్లగొండలోని అవుట్‌డోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా హ్యాండ్ బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా యువజ, క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి, ఎస్‌జీఎఫ్ అండర్–19 కార్యదర్శులు ఇందిర, విమల, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శంభులింగం, హాకీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్‌కరీం, బొమ్మపాల గిరిబాబు, కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

● ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం రాత్రి అడవిదేవులపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు

వార్డుకో ఆఫీసర్

మున్సిపాలిటీల్లో వార్డుల పర్యవేక్షణకు నియామకం

- ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాకు 77 మంది కేటాయింపు
- పన్నుల వసూలు, వసతుల కల్పన, శానిటేషన్ నిర్వహణ బాధ్యతలు వీరివే..



నీలగిరి మున్సిపల్ కార్యాలయం

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇక నుంచి అన్ని మున్సిపాలిటీల్లో వార్డు ఒకరు చొప్పున మొత్తం 77 మందిని వార్డు ఆఫీసర్లు నియమించింది. ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వీరు తమ వార్డు పరిధిలో మౌలిక సౌకర్యాల కల్పన, పన్నుల వసూలు లాంటి విధులు నిర్వహించనున్నారు. అదేవిధంగా అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టినా, అక్రమంగా నల్లా కనెక్షన్ పెట్టుకున్నా, రోడ్లు బాగా లేకున్నా, పారిశుద్ధ్య పనులు సరిగా చేయకున్నా, వీధిలైట్లు వెలగకపోయినా ఆ సమాచారాన్ని వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు తెలియజేయనున్నారు.

మెరుగైన సౌకర్యాలు సమకూరే అవకాశం

వార్డు ఆఫీసర్ల నియామకంతో వార్డుల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సమకూరే అవకాశం ఉండనుంది. చిన్నచిన్న సమస్యల పరిష్కార విషయమై ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లకుండానే రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్డుల్లోనే అందుబాటులో ఉండే వార్డు ఆఫీసర్ల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఏర్పడుతుంది. వార్డులో ఏ అక్రమ నిర్మాణం జరిగినా వార్డు ఆఫీసర్లకు తెలిసిపోనుంది. అదేవిధంగా ఆస్తి పన్ను, నల్లా పన్ను వసూలులో బకాయిలు కూడా ఉండకుండా వసూలు చేసే బాధ్యత కూడా వార్డు ఆఫీసర్ల మీద ఉంటుంది. వార్డులో డ్రెయినేజీలు పూడి మురుగునీరు రోడ్డుపైకి వస్తే వెంటనే సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు చెప్పి కార్మికులను రప్పించి వెంటనే సమస్య పరిష్కరించే బాధ్యత కూడా వీరికి అప్పగించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. వార్డుకు సంబంధించిన వీధిలైట్లు, నివాసాల సంఖ్య, ఎంత ఆస్తి పన్ను ఉంది, ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి, బిల్లులు ఎంత వసూలు, డ్రెయినేజీ కాల్వలు, రోడ్లు తదితర పూర్తి సమాచారం ఈ వార్డు ఆఫీసర్ల వద్ద ఉండనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి త్వరలోనే సర్క్యులర్ విడుదల కానుందని అధికారులు చెబుతున్నారు.

మున్సిపాలిటీ	వార్డులు	కేటాయించిన ఆఫీసర్లు
నల్లగొండ	48	41
మిర్యాలగూడ	48	22
హాలియా	12	01
నందికొండ	12	02
దేవరకొండ	20	04
చండూరు	10	01
చిట్యాల	12	01
నకిరేకల్	20	05

పూర్తిస్థాయి బాధ్యతలు

జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, దేవరకొండ, చండూరు, చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల్లోని అన్ని వార్డుల్లో వార్డుకు ఒకరు చొప్పున వార్డు ఆఫీసర్ రానున్నారు. గతంలో వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులను వార్డు ఆఫీసర్లుగా పెట్టినా ఏదైనా పని ఉన్నప్పుడు మాత్రమే వారిని ఆ వార్డు పరిధిలో పనిచేయించే వారు. కానీ ఇక నుంచి పూర్తి స్థాయి వార్డు ఆఫీసర్లను ప్రభుత్వమే నియమించినందున వారికే అన్నిరకాల బాధ్యతలు అప్పగించనున్నారు.

19 మంది రిపోర్టు చేశారు



నీలగిరి మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ల నియామం కోసం ప్రభుత్వం 41 మంది గ్రూప్–4 ఉద్యోగులను కేటాయించింది. ఇప్పటికే 19 మంది కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఇకనుంచి వార్డు ఆఫీసర్లే వార్డుల్లో పన్నుల వసూలు చేస్తారు.

– సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

ఆఫీసర్లుగా గ్రూప్-4 ఉద్యోగులు

గత ప్రభుత్వ హయాం నుంచి వార్డు ఆఫీసర్లను నియమించాలని భావించారు. కానీ అమలుకు నోచుకోలేదు. ఇటీవల గ్రూప్–4 ఉద్యోగాలు పొందిన వారిని వార్డు ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమిస్తోంది. దీంట్లో భాగంగా 41 మంది గ్రూప్–4 ఉద్యోగులను నీలగిరి మున్సిపాలిటీకి వార్డు ఆఫీసర్లుగా కేటాయించింది. అయితే ఇందులో 19 మంది విధుల్లో చేరారు. మిగతా వారు చేరాల్సి ఉంది. అలాగే ఇతర మున్సిపాలిటీలకు కేటాయించిన వారిలో కొందరు విధులు చేరగా మిగతావారు త్వరలో చేరనున్నారు. దాదాపు అన్ని మున్సిపాలిటీలకు త్వరలో గ్రూప్–4 ఉద్యోగులే వార్డు ఆఫీసర్లుగా రానున్నట్టు అధికారులు చెబుతున్నారు.

‘బ్రాహ్మణవెల్లెంల’ పనులు ప్రారంభించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ఎడమ కాలువ పనులను ఈనెల 25లోగా ప్రారంభించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో బ్రాహ్మణవెల్లెంల ఎడమ కాలువ పనులపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం రూ.32 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణవెల్లెంల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు. భూములో కోల్పోయిన రైతుల నుంచి భూములకు సంబంధించిన పాసు బుక్కులు, ఇతర ధ్రువపత్రాలు సేకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విశలేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

- ఇటీవల ప్రకటించిన ప్రభుత్వం
- దరఖాస్తుదారుల్లో చిగురిస్తున్న ఆశలు
- ప్రజా పాలనలో అందిన అర్జీలు 50 వేలకుపైనే..



నల్లగొండ: వచ్చే సంక్రాంతి పండుగ నాటికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే కొత్తగా పెళ్లి చేసుకున్న వారితోపాటు పిల్లల పేర్లు కార్డుల్లో నమోదుకాని వారు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సంక్రాంతి వరకు రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో ఇప్పటికే అర్జీ పెట్టుకుని ఏళ్ల తరబడిగా ఎదురుచూస్తున్న దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల వివరాలు

మొత్తం కార్డులు	4,66,061
ఆహార భద్రత	4,35,880
అంత్యోదయ	30,118
అన్నపూర్ణ	63
యూనిట్ల సంఖ్య	13,92,829

గతంలో కొందరికే..

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులను ఒకసారి ఇచ్చినప్పటికీ చాలామందికి కార్డులు రాలేదు. ఈ క్రమంలో పెళ్లయిన వారు కొత్త కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే కార్డు రాకపోగా పాత కార్డులో ఉన్న పేర్లు కూడా తొలగిపోయి రేషన్ సరకులకు దూరమయ్యారు. తర్వాత దరఖాస్తులు తీసుకునేందుకు ఆన్‌లైన్ ఆప్షన్ బంద్ కావడంతో దరఖాస్తులు చేసుకోలేకపోయారు. దీంతో చాలా పెళ్లయిన జంటలు కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అప్పట్లో పెళ్లయిన వారు తమ పిల్లల పేర్లను కార్డులో ఎక్కించేందుకు అవకాశం లేక నేటికీ ఎదురుచూస్తూనే ఉన్నారు.

ప్రజాపాలనలో వేలాదిగా దరఖాస్తులు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కార్యక్రమం కింద రేషన్‌కార్డులు, ఇతర పథకాలకు ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఆ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా 50 వేల మందికిపైగా కొత్త రేషన్ కార్డులతోపాటు తమ పిల్లల పేర్లను చేర్పించేందుకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారో తెలియక అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం సంక్రాంతి వరకు రేషన్ కార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో దరఖాస్తుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న రెండు స్టాఫ్‌నర్సు పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న పీఏపల్లి మండలం, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు జనరల్ నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, ఆర్డీఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు నెలకు రూ.19,500 వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని, పీఏపల్లి పీహెచ్‌సీ ఆవరణలోని క్వార్టర్స్‌లోనే నివాసం ఉండాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 31లోగా పీఏపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారికి దరఖాస్తులు అందజేయాలని కోరారు.

మ్యాథ్స్ మాంత్రికులు

గణితంలో ఎలాంటి లెక్కనైనా తేల్చేస్తారు.. పోటీల్లో ప్రత్యేకతను చాటుతారు. ఒలింపియాడ్ పోటీలు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులపై ఆదివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనాలు.. - 8లో



మొక్కల సంరక్షణ బాధ్యత అధికారులదే



నసర్లపల్లి నర్సరీలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

చింతపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నాటిన మొక్కల సంరక్షణకు సంబంధిత అధికారులదేనని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వన నర్సరీని శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధి హామీలో కూలీలకు పని కల్పించేందుకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట దేవరకొండ క్లస్టర్ ఏపీడీ యామిని, ఎంపీడీఓ సుజాత, ఏపీఓ శౌరిరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

గుర్రంపోడు: విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఈఓ భిక్షపతి సూచించారు. గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, స్టోర్‌రూం, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాజా కూరగాయలు, ఆకుకూరలను వినియోగించాలని పేర్కొన్నారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ నోముల యాదగిరి, ఎస్‌ఓ విజయశ్రీ తదితరులు ఉన్నారు.



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

కలగానే ‘అగ్రి’ కళాశాల!

కంపాసాగర్‌లో వ్యవసాయ డిగ్రీ కళాశాల హుళక్కేనా..

- అన్ని వసతులున్నా ఏర్పాటు చేయని ప్రభుత్వం
- మొదట ఇక్కడే నిర్మించాలని యోచన
- ఇప్పుడు సూర్యాపేట జిల్లాకు తరలింపు
- సర్కార్ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు



కంపాసాగర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త (ఫైల్)

త్రిపురారం: నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతన వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగలనుంది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కంపాసాగర్‌లో వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సిద్ధమైంది. ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తరువాత కూడా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఇదే ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. కానీ, ఇప్పుడు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో ఈ కళాశాలను సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే కంపాసాగర్‌లో ఏర్పాటు చేస్తామన్న వ్యవసాయ డిగ్రీ కళాశాలను ఇప్పుడు సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేస్తామని నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనుకూల వాతావరణం ఉన్నా..

వ్యవయసా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు త్రిపురారం మండలం అనుకూలాంగా ఉన్నప్పటికీ ఇక్కడ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం మరోచోట ఏర్పాటు చేయనుండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కంపాసాగర్ గ్రామం 167వ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉండడంతోపాటుగా ఇదే ప్రాంతంలో కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే), ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఉంది. ఇలాంటి ప్రాంతంలోనే వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులతోపాటు అన్నివర్గాల వారికి రవాణాపరంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఇక్కడ ప్రజలు అంటున్నారు.

ఇక్కడి నుంచి తరలించకుండా చూడాలి



బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కంపాసాగర్‌లో వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కానీ, ప్రభుత్వం మారడంతో కార్యరూపం దాల్చలేదు. అన్ని వసతులు ఉన్న ఈ ప్రాంతంలోనే కళాశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యవసాయ కళాశాలను కంపాసాగర్‌లోనే ఏర్పాటు చేసేలా నల్లగొండ ఎంపీ, సాగర్ ఎమ్మెల్యే చొరవ చూపాలి.

– ఇస్లావత్ రాంచందర్ నాయక్, ట్రైకార్ మాజీ చైర్మన్, సత్యంపాడు తండా

అందుబాటులో ప్రభుత్వ భూమి..

త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 125, 126 సర్వే నంబర్లలో సుమారు 305 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిలో ఇప్పటికే 2007లో పాలిటెక్నిక్ డిప్లొమా కళాశాలను ఏర్పాటు చేశారు. 25 ఎరాల భూమి లెదర్ డెవలప్‌మెంట్ ఇండ్రస్టియల్ కార్పొరేషన్‌కు కేటాయించారు. అలాగే బాబుసాయిపేట, కంపాసాగర్, త్రిపురారం గ్రామాలతోపాటు, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ అవసరాలకు కొంత భూమిని కేటాయించారు. అదేవిధంగా 2005లో మరికొన్ని ఎకరాల్లో వ్యవపాయ పరిశోధన స్థానం ఏర్పాటైంది. ఇందులోనే 50 ఎకరాల భూమిని కేవీకే కంపాసాగర్‌కు కేటాయించారు. ప్రస్తుతం సుమారు 230 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. అయితే వ్యవసాయ డిగ్రీ కళాశాలకు సుమారు 75 ఎకరాల భూమి అవసరమున్నప్పటికీ ఇక్కడ వంద ఎకరాల భూమిని వినియోగించుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవు. అయితే ప్రస్తుతం ఇక్కడ కేవీకే, వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల ఉండడంతో వ్యవసాయ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటైతే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండనుంది. అన్ని వసతులు ఉన్న ప్రాంతాన్ని కాదని రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవసాయ డిగ్రీ కళాశాలను ఇప్పుడు సూర్యాపేట జిల్లా మఠంపల్లికి తరలిస్తున్నారనే విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకుని వ్యవసాయ డిగ్రీ కళాశాలను కంపాసాగర్‌లోనే ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

క్లుప్తంగా

సాక్షి విలేకరి సురేష్‌రెడ్డి కన్నుమూత


ఏనుగు సురేష్‌రెడ్డి

భువనగిరి : యాదాద్రి జిల్లా సాక్షి భువనగిరి రూరల్ రిపోర్టర్ ఏనుగు సురేష్‌రెడ్డి శనివారం రాత్రి కన్ను మూశారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు. సురేష్‌రెడ్డి మృతితో కుటుం బసభ్యులు శోకసంద్రంలో మునిగిపో యారు. సురేష్‌రెడ్డి మృతికి సాక్షి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

80 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం


పాలెంతండాలో బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

చింతపల్లి: మండల పరిధిలోని బోటిమీదితం డా, పాలెంతండా, ఎర్రమట్టితండాలల్లో నాటు సారా తయారీ స్థావరాలపై శనివారం నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ సీఐ సైదులు దాడులు నిర్వహిం చి 80 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నాటుసారా తయారు చేసినా, అమ్మి నా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. ఆయన వెంట నాంపల్లి ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, అశోక్‌కుమార్, నాగేశ్వర్‌రావు, జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి, సిబ్బంది ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి



షేక్ రియాజ్ (ఫైల్)

చివ్వెంల(సూర్యాపేట): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంప హాడ్ గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వట్టిఖమ్మంప హాడ్ గ్రామానికి చెందిన షేక్ రియాజ్ (29) ఈ నెల 19వ తేదీ బైక్‌పై సూర్యాపేటకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. వట్టిఖమ్మం పహాడ్ గ్రామ శివారులో రాగానే గ్రామం నుం చి సూర్యాపేటకు బైక్‌పై వెళ్తున్న అదే గ్రామా నికి చెందిన షేక్ అఫ్సర్ ఎదురుగా వస్తున్న రియాజ్ బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రియాజ్ కిందపడడంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించ గా, పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపడంతో ఖమ్మం తరలించారు. అక్కడ ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృ తి చెందాడు. మృతుడి తండ్రి బాలె సైదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేశ్వర్ కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మ్యాథ్స్ మాంత్రికులు

- గణితంలో అద్భుతాలు సృష్టిస్తున్న విద్యార్థులు
- సులభంగా అర్థమయ్యేలా ప్రాజెక్టుల రూపకల్పన
- టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ చూపి కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు

నేడు జాతీయ గణిత దినోత్సవం





సకల శాస్త్రాలకు తల్లివంటిది మ్యాథ్స్. నిత్య జీవితంలో గణితం మనకు ఎంతో ఉపయోగపడుతుంది. గణితంలో కొందరు విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. సులభంగా అర్థమయ్యేలా నమూనాలు రూపొందిస్తున్నారు. సైన్స్ ఫెయిర్లలో ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికవుతున్నారు. టాలెంట్ టెస్ట్‌లు, మ్యాథ్స్‌కు సంబంధించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి పలువురి ప్రశంసలు పొందుతున్నారు. నేడు గణిత మాంత్రికుడు శ్రీనివాసరామానుజన్ జయంతి (మ్యాథ్స్ డే) సందర్భంగా ప్రత్యేక కథనాలు.

ఆకట్టుకున్న క్లినోమీటర్


క్లినోమీటర్‌తో విద్యార్థి, ప్రిన్సిపాల్ (ఫైల్)

కోదాడ : కోదాడలో ఇటీవల నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్‌లో గణిత మోడల్ విభాగంలో కోదాడలోని జయ పాఠశాలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన క్లినోమీటర్ ప్రాజెక్ట్ పలువురిని ఆకట్టుకుంది. ఈ పాఠశా లకు చెందిన విద్యార్థులు నోహియా ఫిర్దోసీఖాన్, మాన్య లు గైడ్ టీచర్ రాజు ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్ తయారు చేశారు. దీన్ని ఉపయోగించి దూరంగా ఉన్న చెట్ల ఎత్తును, బహుళ అంతస్తుల భవనాల ఎత్తును సులువు గా తెలుసుకోవచ్చని విద్యార్థులు చెపుతున్నారు. గణిత శాస్త్రంలో ఉపయోగించే కొన్ని త్రికోణమితి ఫార్ములాల ఆధారంగా ఈ పరికరాన్ని తయారు చేశామని చెపుతు న్నారు. పెద్దగా ఖర్చు లేకుండా చిన్న అట్టముక్కల సాయంతో దీన్ని వీరు తయారు చేయడం గమనించదగ్గ విషయం. ఒక చెట్టుకు వంద మీటర్లు దూరంలో నిలబడి అక్కడి నుంచి చెట్టు యొక్క కొన చూస్తున్నపుడు కంటి చూపు కోణాన్ని మనం నిలబడ్డ దూరాన్ని త్రికోణమితి సూత్రంలో ప్రతి క్షేపించి చెట్టు యొక్క ఎత్తులను, భవనాల ఎత్తులను కనుగొనవచ్చని నిరూపించారు.

నేరడ విద్యార్థినుల 'మాథ్స్ టాలెంట్'

చిట్యాల : చిట్యాల మండలం నేరడ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పలువురు విద్యార్థినులు ప్రతి సంవత్సరం నిర్వహించే రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చుతున్నారు. ఈ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు పర్యవేక్ష ణలో విద్యార్థులు మ్యాథ్స్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. వివిధ ఫౌండేషన్లు నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ల్లో ప్రతిభ చూపి కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ విద్యను ఉచితంగా అభ్యసిస్తున్నారు.

మ్యాథ్స్ టాలెంట్‌తో కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్..

నేరడ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు టాలెంట్ టెస్ట్‌ల్లో ప్రతిభ కనబర్చి కార్పొరేట్ కాలే జీల్లో ఉచితంగా ఇంటర్ చదువుతున్నారు. 2022–23 విద్యా సంవత్సరంలో ఇరగదిండ్ల మాన్యత, మిర్యాల శ్రీనిధి 2023–24లో కందగండ్ల కీర్తన, పొట్టబత్తిని ఫణిశ్రీ, కొన్నే హన్సిక, 2024–25లో పాలకూర అభినయశ్రీ ఉత్తమ ప్రతిభ కన బర్చిన కార్పొరేట్ కాలేజీల్లో ఉచితంగా ఇంటర్ ఎం పీసీ చదువుతున్నారు. అంతేకాకుండా ఇటీవల మ్యాథ్స్ ఫోరం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు.


సతీష్ ఫౌండేషన్ 2024-25లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని పాలకూరి అభినయశ్రీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే..



నేరడ జెడ్పీహెచ్ఎస్‌లో 2022–23లో పదో తరగతి పూర్తి చేశాను. మా పాఠశాల గణిత ఉపాధ్యాయుడు దాస రి శ్రీరాములు గణితంలో నేర్పించిన మెలకువలతో సదిశ ఫౌండేషన్ నిర్వ హించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కన బరిచాను. నాకు సూర్యాపేటలోని స్లోకా కార్పొ రేట్ కాలేజీలో ఉచితంగా ఎంపీసీ సీటు కేటాయిం చారు. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించాను.

– ఇరగదిండ్ల మాన్యత, నేరడ

ముందుగానే గుర్తించి శిక్షణ ఇస్తున్నాం



మా పాఠశాలలో చురుకుగా చదివే విద్యార్థు లను 6, 7వ తరగతి లోనే గుర్తిస్తాం. వారికి మ్యాథ్స్‌లో మెలకువలు నేర్పిస్తాం. దీంతో పలువురు విద్యార్థినులు టాలెంట్ టెస్ట్‌లలో ప్రతిభ కనబర్చి కార్పొ రేట్ కాలేజీల్లో ఉచితంగా విద్యను పొందుతు న్నారు. బాసర ఐఐటీలలో సైతం సీట్లు సాధిస్తున్నారు.

– దాసరి శ్రీరాములు, మాథ్స్ టీచర్, జెడ్పీహెచ్ఎస్ నేరడ

రెండు రేఖల మధ్య కోణాలను కొలిచే సాధనం

మిర్యాలగూడ టౌన్ : రెండు సరళ రేఖల మధ్య కోణాలను, దూరాన్ని కనుక్కోవ డానికి ఉపయోగించే సాధనాన్ని మిర్యా లగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రమావత్ మధు తయారు చేశారు. తక్కువ ఖర్చు తో తయారు చేసిన ఈ సాధనంతో బహు భుజాల మధ్య విభిన్న కోణాలను కొను గొనవచ్చు. నల్లగొండలోని డాన్ బోస్కో స్కూల్‌లో 2023లో సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఈ సాధనం జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించింది. పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయుడు కుర్ర కృష్ణకాంత్‌నాయక్ పర్యవేక్షణలో ఈ సాధనాన్ని తయారు చేసినట్లు విద్యార్థి రమావత్ మధు తెలిపారు.


సైన్స్ ఎగ్జిబిషన్‌లో జిల్లాస్థాయి రెండవ బహుమతి పొందిన సాధనంతో టీచర్ కృష్ణకాంత్‌నాయక్, విద్యార్థి మధు (ఫైల్)

కొన్ని సెకన్లలోనే లెక్క చేస్తాను



గణితంలో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యవస్థల్లో ఒకటి వేదగణితం. వేద గణితం లో ఐదు ప్రాథమిక నియమాలు ఉన్నాయి. వీటిలో మొదటిది నిఖిల సూత్రం, రెండవది గ్యారస్గుణ సూత్రం, మూడవది ఏకనునేన పూర్వేణ సూత్రం, నాల్గవది అంత్యోర్దసకేపి సూత్రం, ఐదవది నవగుణ సూత్రం. ఈ సూత్రాల ఆధారంగా నేను గుణకారం, కూడిక, తీసివేత తదితర లెక్కలను కొన్ని సెకన్లలో పరిష్కరిస్తాను. క్లిష్ట సమస్య లను సైతం పరిష్కరించేందుకు సహాయ పడే సత్వర మార్గాలు, ఉపాయాలు వేదగణితంలో ఉన్నాయి. ఈ వేదగణితం ద్వారా పోటీ పరీక్షల్లో వచ్చే ప్రశ్నలకు సులభంగా, తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చు. 2023లో నల్లగొండలోని డైట్ కళాశాలలో నిర్వ హించిన సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో క్యాలికిలెటర్ స్పీడ్‌లో నేను జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించాను. అందుకు మా పాఠ శాల ఉపాధ్యాయుడు కుర్ర కృషకాంత్‌నాయక్ ఎంతో తోడ్పాటు నందించారు.

– మాళోతు అనిల్, 10వ తరగతి, స్పీడ్ క్యాలికిలెటర్‌లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన గణిత ఎగ్జిబిట్



భువనగిరి : భువనగిరిలో ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో ఆలేరు మండలం టంగుటూరు జెడ్పీహెచ్ ఎస్ 9వ తరగతి విద్యార్థిని బి.శ్వేత ప్రదర్శిం చిన ఎగ్జిబిట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్ కుమారస్వామి సూచనలతో విద్యార్థిని బీజీయ సర్వ సమీకరణాల నిరూపణ ఎగ్జిబి ట్‌ను రూపొందించింది. ఆ ఎగ్జిబిట్ వివరాల ఇలా.. జ్యామితీయ ఆకారాలైన చతురస్రం, దీర్ఘచతురస్రం, ఘనం మొదలగు వస్తువులను ఉపయోగించి కల్పిత భావనలైన బీజీయా సర్వ సమీకరణాలను కృత్యాధార పద్ధతిని నిరూపించవచ్చు. ఇందుకోసం చతురస్ర అట్ట ముక్కలు, ఘనాకార చెక్క దిమ్మెలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా కల్పిత భావనలైన బీజగణిత భావనలను కృత్యాదారం ద్వారా నిరూపణ చేయవచ్చు. అలాగే గుణకారంలో సమయా న్ని తగ్గించాడనికి, ఖచ్చిత విలువను పొందదానికి సర్వ సమీకరణాలు ఉపయోగపడుతాయి. అదే విధంగా సర్వ సమీకరణాలను మాధ్యమిక స్థాయితో నేర్చుకోవడం వల్ల ఉన్నత స్థాయిలో వచ్చే ద్విపద సిద్ధాంతం నేర్చుకోవడం సులభం అవుతుంది. వీటి ద్వారా పాస్కల్ త్రిభుజాన్ని నిర్మిస్తారు. ద్విపద గుణకాలను పొందడంతో పాటు వర్గ సమీకరణాల కారణాంక విభజన చేయవచ్చు. ఇలాం టి విధానాలను అవలబించడం ద్వారా గణితంపై ఆసక్తి ఏర్పడుతుంది.

ఆంధ్రా నుంచి ధాన్యం రాకుండా చర్యలు

- హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ


మాట్లాడుతున్న హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్యనారాయణ, చిత్రంలో ఎస్పీ, డీఎస్పీ

మిర్యాలగూడ: ఆంధ్రా నుంచి దళారులు కొంతమం ది ఫాం–10 ద్వారా సెస్ చెల్లించి అక్రమంగా తెలం గాణ ప్రాంతానికి ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లో విక్రయించడం ద్వారా రూ.500 బోనస్ పొందుతున్నారని దీనిని అరికట్టడానికి చర్య లు తీసుకుంటున్నట్లు హైదరాబాద్ రేంజ్ ఐజీ సత్య నారాయణ పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఉమ్మడి నల్ల గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని రాష్ట్ర సరిహద్దుల్లో 24 చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నుం చి రేషన్ బియ్యం అంధ్రాకు తరలివెళ్త న్నట్లు సమాచారం ఉందని దీనిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామ న్నారు. రేషన్ బియ్యం దందా నిర్వహించే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. రేషన్ బియ్యం, గంజాయి, సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడేళ్లుగా గం జాయి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల 80శాతం వరకు రవాణా తగ్గినట్లుగా పేర్కొన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ రూరల్ ఎస్‌హెచ్‌ఓను సీఐ స్థాయికి పెంచేలా ప్రభు త్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. అనం తరం వాడపల్లి చెక్‌పోస్టును పరిశీలించారు. సమావే శంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు వీరబాబు, కరుణాకర్, ఎస్ఐలు లోకేష్, కృష్ణయ్య, హరికృష్ణ, శేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డీఈఓ భార్య ఫిర్యాదుపై స్పందించిన మహిళా కమిషన్

నల్లగొండ: నల్లగొండ డీఈఓ బొల్లారం భిక్షపతి తనకు విడాకులు ఇవ్వకుండా, కేసు కోర్టులో ఉండ గానే మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని ఆయన భార్య బొల్లారం మాధవి ఈ నెల 27న రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ శుక్రవారం ఈ విషయంపై విచార ణ చేసి తగు చర్యలు తీసుకోవాలని, ఏమి చర్యలు తీసుకున్నారో తమకు రిపోర్టు పంపాలంటూ విద్యా శాఖ కార్యదర్శిని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అక్రమంగా తరలిస్తున్న ఎద్దుల పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్: డీసీఎంలలో అక్రమంగా తర లిస్తున్న ఎద్దులను చౌటుప్పల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరంలోని మానాపురం సంతలో 12 ఎద్దులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తుండగా చౌటు ప్పల్ మండలం తుప్రాన్‌పేట వద్ద పోలీసులు పట్టు కున్నారు. డీసీఎంల డ్రైవర్లు అయిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తక్కర్లపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి రమేష్, నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బైరాపూర్‌తండాకు చెందిన రత్నావత్ పులిసింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చల్లా యాదవరెడ్డి తెలిపారు. రెండు డీసీఎంలను సీజ్ చేసి, పట్టుబడిన ఎద్దులను హైదరాబాద్‌లోని జియా గూడలో గల గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

- 2,026 కేజీల బెల్లం, 100 కేజీల పటిక స్వాధీనం

హుజూర్‌నగర్: ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో బైక్, టాటా ఇంట్రా వాహనంలో తరలిస్తున్న బెల్లం, పటిక పట్టుబడింది. ఎక్సైజ్ సీఐ జి. నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం సీత్లాతండా గ్రామం వద్ద శనివారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేస్తుండగా.. నేరేడుచర్లకు చెందిన కంకిపటి శివ గోవిందు, నల్లగొండ జిల్లా హైదర్‌ఖాన్‌గూడకు చెందిన జాకీర్ పాషా, గరిడేప ల్లి మండలం ఎల్‌బీనగర్‌కు చెందిన ఒగ్గు బాలకృష్ణ ద్విచక్ర వాహనం, టాటా ఇంట్రా వాహనంపై 2,026 కేజీల బెల్లం, 100 కేజీల పటిక తరలిస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన వాహనాలను ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవి కుమార్, గోపిరెడ్డి, బాలు పాల్గొన్నారు.


పట్టుబడ్డ బెల్లం, పటికను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమే


ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బాలుర జట్టుకు బహువతి ప్రదానం చేస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్, అధికారులు

- అదనపు కలెక్టర్ గంగాధర్


ప్రథమ స్థానంలో నిలిచిన బాలికల జట్టుకు బహుమతి అందజేస్తున్న అదనపు కలెక్టర్

భువనగిరి : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అదనపు కలెక్టర్ గంగాధర్ సూచిం చారు. భువనగిరిలో జరుగుతున్న సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భం గా తెలంగాణ సాంఘికక సంక్షేమ గురుకుల పాఠ శాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తుందని, ఆసక్తి కలిగిన విద్యార్థులు ప్రతిభ చాటుకోవాలన్నారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యో గాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. క్రీడా కారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించిందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెస్ చిస్తీ, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజనేయు లు, భువనగిరి, బీబీనగర్ ఎండీపీఓలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ బాల కృష్ణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణ, జిలా అథ్లెటిక్స్ సెక్ర టరీ గోపాల్, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

దేవరకొండ: రోడ్డు దాటుతున్న మహిళను కారు ఢీకొట్టడంతో మృతిచెందింది. ఈ ఘటన శుక్ర వారం రాత్రి దేవరకొండ మండలం తూర్పుపల్లి వద్ద జరిగింది. శనివారం ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుపల్లి గ్రామానికి చెందిన అంకూరి ఎల్ల మ్మ(55) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. శుక్రవారం రాత్రి ఇంటి నుంచి కిరాణా దుకాణానికి వెళ్తున్న ఆమె రోడ్డు దాటుతుండగా దేవరకొండ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

సిలిండర్ అపహరిస్తూ పట్టుబడ్డ దొంగలు

రామన్నపేట: సిలిండర్ అపహరిస్తూ ఇద్దరు దొంగ లు పట్టుబడ్డారు. ఈ ఘటన శనివారం రామన్న పేట మండలం బోగారం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ –మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అన్నో జిగూడకు చెందిన గణపురం నిఖిల్, అతడి భార్య శ్వేత భోగారం సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో గ్యాస్ సిలిండర్ దొంగిలించి తీసుకె ళ్తుండగా అదే గ్రామానికి చెందిన కూనూరు వెంక టేశం, మేడి వెంకటేష్ గమనించి వారిని ఆపి ఆరా తీయగా పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసు లకు సహాయంతో వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కూనూరు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ పి. మల్లయ్య తెలిపారు.

వేతనాల పెంపు కోసం పోరాటం చేయాలి

హుజూర్‌నగర్: దేశంలోని కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కొరకై పోరాటం చేయాలని ఐఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శనివారం న్యూఢిల్లీలో జరిగిన 314వ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాం ట్రాక్టు కార్మికులను ఐక్యం చేసి వారి తరఫున పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.


మాట్లాడుతున్న నాగన్నగౌడ్

ఎంజీయూలో క్విజ్ పోటీలు


క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నల్లగొండ రూరల్: మహాత్మా గాంధీ యూనివర్సిటీ శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. కామర్స్ విభాగంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎంబీఏ విద్యా ర్థులు మొదటి బహుమతి సాధించగా.. టూరిజం విద్యార్థులు ద్వితీయ బహు మతి పొందారు. రెండు జట్లను కలిపి టాటా క్లబ్‌గా ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆకుల రవి, ఎంపీఎస్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కొండమల్లేపల్లి: అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకు న్నాడు. ఈ ఘటన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం వెలుగు లోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కందుకూరు మండలం పులుకూరు గ్రామానికి చెందిన తన్నీరు ప్రసా ద్(40) కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో దోనియాల గ్రామ పంచాయతీ సమీపంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. మేస్త్రీ పనిచే స్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రసాద్ నిత్యం కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడేవాడు, కానీ కొన్నిరోజుల నుంచి కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రసాద్ ఎత్తకపోవడంతో అతడి సోదరుడు తన్నీరు గోపి శనివారం కొండమల్లేపల్లిలోని అద్దె ఉంటున్న ఇంటికి వచ్చి చూడగా ప్రసాద్ ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రామ్మూర్తి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొం డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రసాద్ మృతికి గల కారణాలు తెలియా ల్సి ఉంది. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నల్లగొండ క్రైం: నల్లగొండ రైల్వే స్టేషన్ పరిధిలోని అనపర్తి సమీపంలో గుర్తుతె లియని వ్యక్తి శనివారం మృతిచెందాడు. మృతుడి వయస్సు సుమారు 30 ఏళ్లు ఉంటుందని, అతడు ఎలా మృతిచెందిన విషయం తెలియరాలేదని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.